
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక
సంపుటి: 16 సంచిక: 260 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 30-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

# మిడ్జిల్ టూ.. తెలంగాణ సీఎం

## - ప్రజా ప్రతినిధిగా రేవంత్ రెడ్డి 20 ఏళ్ల ప్రస్థానం

**హైదరాబాద్, జూన్ 29 (వన్‌నేషన్):** వెయ్యి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది! సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం కూడా సరిగ్గా ఇలాగే ప్రారంభమైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యుడిగా ఆయన వేసిన తొలి అడుగు.. నేడు ఆయనను రాష్ట్ర అత్యున్నత పీఠంపై కూర్చోబెట్టింది. ప్రజాప్రతినిధిగా ఆయన ప్రస్థానం ప్రారంభమై ఈ జూలై 4 నాటికి సరిగ్గా 20 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ చరిత్రాత్మక మైలురాయిని పురస్కరించుకుని, జూలై 4న సీఎం రేవంత్ రెడ్డి మిడ్జిల్‌లో పర్యటించనున్నారు. తన రాజకీయ జన్మభూమి అయిన మిడ్జిల్ ప్రజల సమక్షంలోనే ప్రజాప్రతినిధిగా 20వ పుట్టిన రోజును జరుపుకోవాలని సీఎం నిర్ణయించారు. అప్పట్లో తన గెలుపునకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ జరిగే బహిరంగ సభలోనూ పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజాప్రతినిధి నుంచి సీఎం పీఠం దాకా సాగిన తన ప్రస్థానానికి పునాదిగా నిలిచిన మిడ్జిల్ ప్రజలకు వరాలూ ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో పనిచేసినా, ప్రత్యక్ష రాజకీయాల్లో రేవంత్ రెడ్డి తొలి



అడుగు స్వతంత్రంగానే పడింది. ఉమ్మడి రాష్ట్రంలో 2006 పరిషత్ ఎన్నికల్లో మిడ్జిల్ జడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, జూలై 4న విజయం సాధించారు. మరుసటి ఏడాదే (2007) మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగానే గెలిచి, శాసనమండలిలో అడుగు పెట్టారు. అనంతరం టీడీపీలో చేరిన రేవంత్‌రెడ్డి.. తన వాగ్ధాటితో అనతి కాలంలోనే ఆ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అయితే తెలంగాణ శాసనభలో టీడీపీఎల్పీ..

4లో

# వైసీపీ కొత్త డ్రామా!



## - మొన్న 3 రాజధానులు.. నిన్న మావిగన్ మాట.. నేడు అమరావతి పరిరక్షణట! - మంత్రులతో భేటీలో సీఎం వ్యాఖ్యలు

**అమరావతి, జూన్ 29 (వన్‌నేషన్):** వైసీపీ ఓ క్రిమినల్ పార్టీ అని, రౌడీయిజాన్నే నమ్ముకుందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. "శుభ కార్యాలకు వెళ్లినా, పరామర్శలకు వెళ్లినా గొడ్డలి పార్టీ నేతల వెంట రౌడీ షీటర్లు ఉండాల్సిందే. ఆ పార్టీ నైజాన్ని నిత్యం ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది. అధికారం కోసం వారు ఎలాంటి పనులకైనా బరితెగిస్తారు.వారి అమరావతి పర్యటనే దీనికి నిదర్శనం" అని ఆయన వ్యాఖ్యానించారు. సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం లంచ్ సమావేశం నిర్వహించారు. అమరావతిని మొన్నటి వరకు వ్యతిరేకించడంతోపాటు, అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టే రోజు కూడా మావిగన్ అని మాట్లాడి వైసీపీ నేతలు నవ్వులపాలయ్యారని సీఎం తెలిపారు. అలాంటిది ఇప్పుడు అమరావతి పరిరక్షణ సమితి పేరుతో కొత్త డ్రామాకు తెర లేపారన్నారు. వైసీపీ ద్వంద్వ విధానాన్ని


5లో

## శ్రీ సత్య సాయి నృత్య అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా

# సహస్రాంజలి కార్యక్రమం



**హైదరాబాద్, జూన్ 29 (వన్‌నేషన్):** బషీర్బాగ్లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో శ్రీ సత్య సాయి నృత్య అకాడమీ సౌజన్యంతో అకాడమీ గురువు సహస్రాంజలి రేపర్ల చంద్ర శేఖర్ శిష్యురాలు అవధాని సహస్ర ఆధ్వర్యంలో సహస్రాంజలి ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి. వసుంధర డిప్యూటీ డైరెక్టర్, అకౌంట్స్ అండ్ ట్రెజరీస్ తెలంగాణ ప్రభుత్వం, డా. ఆర్.ప్రసన్న రాణి కూచి పూడి గు రు, నృత్యో దయ డా న్స్ అ కాడమీ వ్య వస్థాపకులు, దర్శకులు, ప్రత్యేక ఆహ్వానితులు డి.వి. నారాయణ మూర్తి కూచిపూడి ఎక్స్పొనెంట్ గురువు, స్క్రిప్ట్ రైటర్, వాణి రమణ కూచిపూడి డాన్స్ ఎక్స్పొనెంట్ గురు అండ్ డైరెక్టర్ ఎస్.జి.ఎస్ కూచిపూడి నృత్య అకాడమీ, రాజేశ్వర శర్మ కర్ణాటక సంగీతం గురువు ప్రణవనా దలయం కర్ణాటక సంగీతం అకాడమీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి అవధాని సహస్ర వివిధ శాస్త్రీయ పాటలతో కూచిపూడి నృత్యాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకి ఈ అవకాశం కల్పించిన శ్రీ సత్య సాయి నృత్యాకాడమీ తన గురువుగారు రేపర్ల చంద్రశేఖర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సముద్రంలో విమానాశ్రయం

## - దేశంలోనే తొలిసారిగా నిర్మాణానికి కసరత్తు - మహారాష్ట్రలోని కోరే బీచ్‌లో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.45 వేల కోట్లు



**ముంబై, జూన్ 29:** దేశంలోనే తొలి సముద్ర విమానాశ్రయం (ఆఫ్‌షోర్ ఎయిర్‌పోర్ట్) నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి. మహారాష్ట్రలోని పాల్ఘాట్ జిల్లా కోరే బీచ్ దీనికి వేదిక కానుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సమర్పించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తాజాగా అధికారులను ఆదేశించారు. సముద్ర విమానాశ్రయం అంటే.. సముద్రంలో ఉండే విమానాశ్రయమే. లోతు తక్కువ ఉన్న ప్రాంతాన్ని మట్టితో పూడ్చి దానిపైన ఎయిర్‌పోర్టును నిర్మిస్తారు. పరిమిత భూభాగం ఉన్న వాణిజ్య కేంద్రాల్లో పెరుగుతున్న రాకపోకలను, అవసరాలను తీర్చటానికి ఈ తరహా విమానాశ్రయాలను నిర్మిస్తుంటారు. జపాన్, హాంగ్‌కాంగ్, దక్షిణ కొరియాల్లో ఇప్పటికే ఆఫ్‌షోర్ ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. మూడు వైపులా సముద్రం ఉండే ముంబై మహానగరంలోనూ భూభాగం చాలా పరిమితం అన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దేశంలో తొలి సముద్ర విమానాశ్రయాన్ని.. ముంబైకి ఉత్తరాన 120 కి.మీ.ల దూరంలో ఉండే కోరే బీచ్‌లో నిర్మించాలన్న ప్రతిపాదన ముందుకొచ్చింది.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని


అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.
9948222240

## రష్‌కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ల కోసం
# ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**హైదరాబాద్, జూన్ 29 (వన్‌నేషన్):** ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్న రష్‌కేర్ హాస్పిటల్స్, ఎల్‌బీ నగర్ 'ఎక్స్' రోడ్స్ ఆధ్వర్యంలో చంద్రపురి కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరంలో సోమవారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో సీనియర్ సిటిజన్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బీపీ పరీక్ష, గ్రాబ్స్ (రాండమ్ బ్లడ్ షుగర్) పరీక్ష, ఈసీజీ స్క్రీనింగ్ వంటి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు పొందారు. ఈ సందర్భంగా రష్‌కేర్ హాస్పిటల్స్ డా. ఎం. సాయి చరణ్ మాట్లాడుతూ, వృద్ధాప్యంలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, మందులను వైద్యుల సూచనల మేరకు తీసుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగిన వ్యాయామం చేయడం ద్వారా మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు వంటి వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు.



రష్‌కేర్ హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేషన్ డా. రాము మాట్లాడుతూ, "సీనియర్ సిటిజన్లు కుటుంబానికి, సమాజానికి మార్గదర్శకులు. వారి అనుభవం, విలువలు, సేవలు సమాజానికి అమూల్యమైనవి. వారి ఆరోగ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించవచ్చు. ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం ప్రతి కుటుంబం లక్ష్యంగా పెట్టుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో లిబి. భీమ్ రెడ్డి (అధ్యక్షులు), ఎన్. వేమా రెడ్డి (కార్యదర్శి), సోమి రెడ్డి (కాలనీ అధ్యక్షులు), మధుసూద రెడ్డి (మాజీ అధ్యక్షులు), శివ శంకర్ రెడ్డి (సభ్యులు)లితో పాటు చంద్రపురి కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొని రష్‌కేర్ హాస్పిటల్స్ నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరాన్ని అభినందించారు.




రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సామాజిక ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ, "వ్యాధిని ముందుగానే గుర్తిస్తే ప్రాణాలను కాపాడవచ్చు" అనే సందేశంతో ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు రష్‌కేర్ హాస్పిటల్స్ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# భావప్రకటన స్వచ్ఛకు భంగం కలిగించలేము

**- దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ సంచలన మైన తీర్పు!! .ఆర్టికల్ 19 -- 1 ( ఎ ) జర్నలిజానికి వార్త సేకరణ హక్కు - వర్కింగ్ జర్నలిస్టుల వార్తలు ( ప్రెస్ & ఎలెక్ట్రానిక్ మీడియా ) పై పోలీసు కేసులు చెల్లవు !!**




**న్యూఢిల్లీ, జూన్ 29 (వన్‌నేషన్):** రాజ్యాంగం లో కల్పించిన భావ ప్రకటన స్వచ్ఛను న్యాయస్థానం భంగం కలిగించలేదని రాజ్యాంగంలో ని ఆర్టికల్ 19 - 1 (ఎ) ప్రకారం జర్నలిస్టులకు వార్తల సేకరణ లో ఎక్కడైనా ఏ ప్రభుత్వ .ప్రయివేట్ సంస్థల్లో వారు కెమెరాలు .పెన్నులు వాడ వచ్చని . పెన్ను పట్టిన స్క్రిప్ట్ .వీడియో కెమెరా పట్టి .తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ లిస్టులే.అని సుప్రీంకోర్టు సంచలమైన తీర్పును వెలువడించింది .ఈ మేరకు నిజాలను వెలికితీసేందుకు ఎక్కడైనా వారు వీడియో లు ఫోటోలు తీయవచ్చని స్పష్టం చేసింది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో .ప్రయివేట్ సంస్థల కూడా వార్తలు సేకరణకు కెమెరా పట్టవచ్చు అని

ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసే వారు,వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారులు వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు అని సుప్రీంకోర్టు స్పష్టంగా తెలిపింది .

శాటిలైట్ ఛానెల్స్,యూట్యూబ్ చానల్స్ తదితర న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, జర్నలిస్ట్ సంఘాల నేతల సూచనలు పరిగణనలోకి తీసుకొని వార్త సేకరణ లో నిజ నిజాలు పై ఆధార పేడే విదంగా ముందుగా జర్నలిస్ట్ సంఘాల తో చర్చించి కేసుల్లో ముందుకెళ్లాలని అలా కాకుండా అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై,అట్టి పోలీస్ లపై చర్యలు తప్పదని గౌరవ సుప్రీం కోర్ట్ స్పష్టం చేసింది

# ప్రజావాణికి(108)ఫిర్యాదులు



**రంగారెడ్డి జిల్లా, జూన్ 29 (వన్ నేషన్):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (108) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--20, ఇతర శాఖలు --88, మొత్తం దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో పల్స్ పోలియో కార్యక్రమం



**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 29 (వన్‌నేషన్):** కూకట్పల్లి నియోజకవర్గం లో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విస్తృతంగా జరిగింది కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు చిన్నారులకు చుక్కల మందు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు పోలియో రహిత రాష్ట్రంగా తెలంగాణను చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం గా నిర్ణయించుకుందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని పటిష్టంగా ఏర్పాటు చేశారన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు అధికారులు సక్సెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బాపమ్మాయ్, హెల్త్ అసిస్టెంట్ రోజా, సుజాత,ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి రంగమోహన్, రామారావు, చలసాని నలినీ కాంత్, కళ్యాణ్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# 104 ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కట్ట లింగం, ప్రధాన కార్యదర్శి అల్లె రాంకుమార్,ఏకగ్రీవంగా ఎన్నిక



**హైదరాబాద్, జూన్ 29 (వన్‌నేషన్):** శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి మరియు శ్రీ శ్రీ శ్రీ మాత మహంకాళి దేవి 104 ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కట్ట లింగం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి మరియు శ్రీ శ్రీ శ్రీ మాత మహంకాళి దేవి 104 ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కట్ట లింగం ప్రధాన కార్యదర్శి అల్లె రాంకుమార్,ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణుబాబు, కమిటీ గౌరవ సలహాదారులు కట్ట రాజయ్య, గూడబోయిన శివ రత్నం, కట్ట శివరాజ్, సేనాపతి చంద్రశేఖర్, గాండ్ల నిరంజన్ బాబు,ప్యాట నందకిషోర్ మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల ప్రాథమిక ఆదర్శ పాఠశాల టీచర్లు కొరత

**కర్నూలు, జూన్ 29 (వన్‌నేషన్):** కర్నూలు జిల్లా నందవరం మండలం హాలహర్వి గ్రామం బీవీ కాలనీలో ఉన్న మండల ప్రాథమిక ఆదర్శ పాఠశాల టీచర్లు కొరత. మాకు టీచర్స్ కావాలని విద్యార్థుల, తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నేడు కూటమి ప్రభుత్వం విద్య వ్యవస్థ లో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని అంటున్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అందుకు నిదర్శనమే హాలహర్వి పాఠశాలలో ఉన్న 150మంది విద్యార్థుల దుస్థితి తెలుసుకొన్న వైఎస్ఆర్సిపి కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక జిల్లా విద్యాశాఖ అధికారి శ్రా. సుధాకర్ గారికి చరవాణిలో ఫిర్యాదు చేయగా సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి త్వరలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తామని అన్నారు, త్వరలో ఉపాధ్యాయులను నియమించి 150 మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి పోకుండా కాపాడతారని ఆశిస్తున్నని పేర్కొన్నారు.



**ఇట్లు**
**శ్రీమతి బుట్టా రేణుక, మాజీ పార్లమెంట్ సభ్యురాలు**
**వైఎస్ఆర్సిపి కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త**

# ఎన్ఎస్ఎల్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శశిధర్ రెడ్డి



**అమీన్పూర్, జూన్ 29 (వన్ నేషన్):** బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీలో అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సీసీ రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతో పాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం అత్యవసరమని నివేదించారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న శశిధర్ రెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతన్న , శర్మ, సురేష్ నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & మెకానికల్ ఇంజనీరింగ్‌లో జరిగిన

# 109వ స్నాతకోత్సవ వేడుకలు

**హైదరాబాద్, జూన్ 29 (వన్‌నేషన్):** 27 జూన్ 2026న సికింద్రాబాద్‌లోని మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & మెకానికల్ ఇంజనీరింగ్‌లో జరిగిన 109వ స్నాతకోత్సవ వేడుకలో, డిగ్రీ ఇంజనీరింగ్ (DE-106) కోర్సుకు చెందిన 32 మంది అధికారులు మరియు టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ (TES-44) కోర్సుకు చెందిన 13 మంది అధికారులకు (వీరిలో మిత్ర దేశాలకు చెందిన నలుగురు అధికారులు కూడా ఉన్నారు) బి.టెక్ డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. ముఖ్య అతిథి, MCEME





కమాండెంట్ మరియు కార్ప్స్ ఆఫ్ జువీజు కల్నల్ కమాండెంట్ అయిన లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే, ‍ూఎూవీ, ‍ూవీ చేతుల మీదుగా ఈ డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి.

DE-106 కోర్సులో, ఓవరాల్ బెస్ట్ స్టూడెంట్‌గా ఎంపికైనందుకు మేజర్ భర్తేందు నేగికి ప్రతిష్టాత్మకమైన DGEME ట్రోఫీ, DGEME గోల్డ్ మెడల్ మరియు GOC-in-C ARTRAC బుక్ ప్రైజ్ ప్రదానం చేయబడ్డాయి. మెకానికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాలలో వరుసగా టాపర్లుగా నిలిచినందుకు కెప్టెన్ ప్రభాత్ చంద్ర, కెప్టెన్ గౌతమ్ మరియు కెప్టెన్ రేశివ్ కశ్యప్‌లకు కమాండెంట్ సిల్వర్ మెడల్ ప్రదానం చేయబడింది. TES-44 కోర్సులో, ఓవరాల్ బెస్ట్ స్టూడెంట్‌గా నిలిచినందుకు లెఫ్టినెంట్ సాహిబ్ సింగ్‌కు ప్రతిష్టాత్మకమైన GOC-in-C ARTRAC ట్రోఫీ, బుక్ ప్రైజ్‌తో పాటు DGEME గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేశారు. రాయల్ భూటాన్ ఆర్మీకి చెందిన లెఫ్టినెంట్ జెమ్ ఫుబ్, లెఫ్టినెంట్ అనుజ్ వశిష్ట్‌లకు వరుసగా మెకానికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలో టాపర్లుగా నిలిచినందుకు కమాండెంట్ సిల్వర్ మెడల్‌ను ప్రదానం చేశారు.

పట్టభద్రులైన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, జనరల్ వర్ష్నే వారి వృత్తిపరమైన అభివృద్ధిలో ఒక కీలకమైన దశను విజయవంతంగా పూర్తి చేసినందుకు వారిని అభినందించారు. “మనం చాలా త్వరగా వృద్ధులమై, చాలా ఆలస్యంగా జ్ఞానాన్ని సంపాదించడమే జీవితంలోని విషాదం” అనే రోమన్ తత్వవేత్త మార్కస్ సిసిరో మాటలను ప్రస్తావిస్తూ, యువ అధికారులు ప్రతి అనుభవం నుండి నేర్చుకోవాలని, వారి వృత్తి జీవితంలో తొలిదశలోనే పరిపూర్ణతను, జ్ఞానాన్ని పొందాలని ఆయన కోరారు. జర్మన్ గణిత శాస్త్రవేత్త కార్ల్ గుస్తావ్ జాకోబీ యొక్క ప్రసిద్ధ “ఇన్వర్షన్” సూత్రాన్ని ప్రస్తావిస్తూ, కొన్నిసార్లు సమస్యను తిప్పి, సమస్య పరిష్కారానికి భిన్నమైన విధానాన్ని అవలంబించాలని జనరల్ అధికారులకు సలహా ఇచ్చారు. సెయింట్ అగస్టిన్ బోధనలను, “రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్లు చేసే విధంగానే చేయాలి” అనే సూక్తిని ఉటంకిస్తూ, భారత సైన్యం యొక్క విలువలు, నైతిక విలువలను పాటిస్తూనే సంస్థలో నిలకడ, అనుకూలత, సమర్థవంతంగా




కలిసిపోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. విజయం అనేది పూర్తిగా వ్యక్తిగతమైన విషయమని, దానికి పట్టుదల, శీలం, దృఢత్వం అవసరమని హైలైట్ చేస్తూ, అధికారులు తమ సౌకర్యవంతమైన పరిధులను దాటి, సాధారణత్వాన్ని సవాలు చేసి, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆయన కోరారు. మున్షీ ప్రేమ్‌చంద్ రచించిన ‘ఈద్గా’ మరియు రామ్‌ధారి సింగ్ దింకర్ వ్యాస సంకలనం ‘రేతీ కే ఫూల్’ నుండి స్ఫూర్తి పొంది, ఆయన తక్షణ తృప్తిని వాయిదా వేయడంలోని సుగుణాలను, అలాగే అనుకూలమైన మరియు సవాలుతో కూడిన సమయాలలో కూడా స్థిరంగా నిలబడగల సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. ఈ వేడుకలో భాగంగా, పట్టభద్రులైన అధికారులు అభివృద్ధి చేసిన వినూత్న ప్రాజెక్టుల ప్రదర్శనను కూడా నిర్వహించారు. ఇది వర్ధమాన సాంకేతికతలలోని పురోగతులను ప్రదర్శిస్తూ, రక్షణ సాంకేతికతలో ఆత్మనిర్భరత స్ఫూర్తిని చాటింది. DE-106 కోర్సు మరియు DE-45 కోర్సు అధికారులు అభివృద్ధి చేసిన ప్రాజెక్టులలో, వరుసగా “అకౌస్టిక్స్–ఆధారిత గన్ షాట్ లోకలైజేషన్ & డిటెక్షన్ సిస్టమ్ విత్ మ్యాప్ ఓవర్‌లే” మరియు AI–పవర్డ్ ఆఫ్‌లైన్ సెమాంటిక్ సెర్చ్ ఇంజిన్” ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపికయ్యాయి.

## సంతాప సందేశం

**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 29 (వన్‌నేషన్):** ఇటీవల స్వర్గస్థులైన తెలుగుదేశం పార్టీ మాజీ నాయకులు, సినీ నిర్మాత, సామాజికవేత్త గొట్టిముక్కల పద్మారావు చిత్రపటానికి నమస్కరించి ఘన నివాళులు అర్పించడమైనది. వారి కుటుంబసభ్యులను కలిసి ప్రఘాఢ సానుభూతి ప్రకటించడం జరిగింది. స్వతహాగా తెలుగుదేశం పార్టీ అభిమానులమైన మా కుటుంబానికి హైదరాబాద్ / కూకట్పల్లి లో (1995–96) పరిచయమైన మొట్ట మొదటి తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిముక్కల పద్మారావు. పార్టీ అభిమానంతో పాటుగా బాగ్ అమీర్ లో వారి మాతృమూర్తి పేరుమీద రాజ్యలక్ష్మి నివాస్ అనే అపార్ట్మెంట్ ని వారు నిర్మించడం, అందులో మా మామయ్య ఫ్లాట్ కొనుక్కోవడం ద్వారా వారి కుటుంబసభ్యులతో తరుచుగా కలవడం జరుగుతుండేది. ఎంతో మృదుస్వభావి అయిన పద్మారావు అంటే నాకు ఒక ప్రత్యేకమైన అభిమానం, గౌరవం ఏర్పడింది. వారి రాజకీయ ప్రయాణం ఎలా జరిగినా మేము కలిసినప్పుడు అదే అభిమానంతో మాట్లాడుకోవడం జరిగేది. నేను రాజకీయంగా తెలుగుదేశం పార్టీ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నా వారి మాటతీరులో ఎప్పుడూ తేడా కనిపించేది కాదు. “2018 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో మహాకూటమి” తరుపున ప్రచారంలో ముఖ్య నాయకులుగా కీలక భూమిక పోషించడం మరువలేనిది. గొట్టిముక్కల పద్మారావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ.. మరొక్కమారు నివాళులు అర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో.. వెంకట్, పోసాని శ్రీనివాసరావు, ఆలూరి ధర్మారావు పలువురు మిత్రులు పాల్గొన్నారు.




మీ వేజండ్ల కిషోర్ బాబు Ex. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,
పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ, తెలంగాణ

## కబ్జాదారుల గుప్పిట్లో 50 కోట్ల CMC(GHMC) బల్దియా భూమి!

**- శేరిలింగంపల్లి చందానగర్‌లో 4 వేల గజాల స్థలం ఆక్రమణ - అడ్డగోలుగా ప్రహరీ కూల్చి ఆక్రమించిన CMC అధికారుల మొద్దునిద్ర - బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో మహిళా భవనంకు,ఫంక్షన్ హాల్ కోసం భూమి కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వలో కబ్జాదారుల పాలు - కలెక్టర్ ఇచ్చిన అధికారిక పత్రంలు ఇచ్చిన చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న సీఎంసీ యంత్రాంగం - ప్రజాప్రతినిధి అండతో మున్సిపల్ అధికారుల తీరుపై మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ధ్వజం - తక్షణమే ఉన్నతాధికారులు స్పందించకపోతే మహిళలతో కలిసి న్యాయపోరాటం తప్పదని హెచ్చరిక**

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 29 (వన్ నేషన్):** మహిళమణుల అవసరాల కోసం కేటాయించిన సుమారు 50 కోట్ల విలువైన జవీజ భూమి కబ్జాదారుల పాలవుతున్నా మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర వీడటం లేదు. కాపాడాల్సిన అధికారులే ప్రజాప్రతినిధి అండతో కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చందానగర్ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ బాగోతం మున్సిపల్ అధికారుల అంతులేని నిర్లక్ష్యానికి, అధికార దుర్వినియోగానికి అద్దం పడుతోంది. సొంత భూమిని రక్షించుకోవడంలో విఫలమైన అధికారుల తీరుపై చందానగర్ మాజీ కార్పొరేటర్, న్యాయవాది బొబ్బ నవతారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ కు,గత 2 సంవత్సరాలుగా పిర్యాదు చేస్తున్న పట్టించుకోవడం లేదు అని ఉన్నతాధికారులకు ఆమె ఘాటైన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చందానగర్ డివిజన్ కైలాష్ నగర్ కాలనీలోని సర్వే నెంబర్ 210లో సుమారు 4 వేల గజాల స్థలం ఉంది. దీని బహిరంగ మార్కెట్ విలువ దాదాపు రూ. 50 కోట్లు ఉంటుంది. ఈ స్థలంలో మహిళా భవనం, మోడల్ మార్కెట్, ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 2018 (మార్చి 7న), 2019 (మే 5న) ప్రొసీడింగ్స్ (రాజ1/3076/2016) ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించారు. దీని ప్రకారం 2019లోనే కార్పొరేషన్ అధికారులు ఆ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి, గేటు కూడా ఏర్పాటు చేశారు. అయితే, కబ్జాదారులు 2022 ఆగస్టు 10న, 2024 ఫిబ్రవరి 9న దౌర్జన్యంగా ఆ ప్రహరీని కూల్చేశారు. ఇంత జరుగుతున్నా స్థానిక మున్సిపల్ అధికారులు చోద్యం చూశారే తప్ప చర్యలు తీసుకోలేదు. స్థలం ఆక్రమణకు గురవుతుండటంపై మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఆర్టీఐ కింద దరఖాస్తు చేయగా.. అధికారులు అత్యంత బాధ్యతారాహిత్యంగా బదులిచ్చారు. అది మాది కాదు ప్రభుత్వ భూమి అని, దానికి సంబంధించిన వివరాలు తమ వద్ద లేవని తప్పుడు సమాచారం ఇచ్చారు. దీంతో ఆమె స్వయంగా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ కాపీలను జతచేసి.. 2024లో అప్పటి డెప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. 2025 నవంబర్‌లో సైతం జోనల్ కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం ఇచ్చారు. అయినా ఉన్నతాధికారుల్లో ఉలుకూ పలుకూ లేదు. మున్సిపల్ అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకున్న కొందరు, అదే స్థలంలో టీజీఎస్పీడీసీఎల్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి తెరతీశారు. దీనిపై నవతారెడ్డి ఆర్టీఐ ద్వారా విద్యుత్ శాఖను వివరణ కోరగా.. ఆ భూమికి సంబంధించి తమ వద్ద ఎలాంటి అధికారిక కేటాయింపు పత్రాలు లేవని,ప్రజాప్రతినిధుల సూచనతో నిర్మాణం చేశామని సమాధానమిచ్చారు. ఇదే విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీయగా.. తాము విద్యుత్ శాఖకు హెచ్‌ఎంసీ యాక్ట్ యూ బై ఎస్ 635 కింద నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకున్నారు. కోట్లాది రూపాయల భూమిని ఆక్రమించి,ఎలాంటి అనుమతులు లేకుండా స్థలంలో పత్రాలు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే నోటీసులు ఇచ్చి వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తున్నా జీహెచ్‌ఎంసీ/సీఎంసీ అధికారులు చోద్యం చూస్తున్నారు. రూ.50 కోట్ల ప్రజా ధనాన్ని కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు. కలెక్టర్ ప్రొసీడింగ్స్ ప్రకారం తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకుని, మహిళా భవనం, ఫంక్షన్ హాల్ నిర్మించాలి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి తక్షణమే అక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో మున్సిపల్ అధికారుల తీరును ఎండగడుతూ పెద్ద ఎత్తున మహిళ పోరాటం, న్యాయ పోరాటం చేస్తామని బొబ్బ నవతారెడ్డి హెచ్చరించారు.





## చేనేత సహకార సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల..

**యాదాద్రి జిల్లా: రామన్నపేట జూన్ 29 (వన్ నేషన్) :** చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర సహకార సంఘం నోటిఫికేషన్ విడుదల చేయగా సోమవారం స్థానిక కాటన్ చేనేత సహకార సంఘంలో ఎన్నికల అధికారి కే సురేష్ షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్ల వెంకటేష్ కు ధ్రువీకరించిన ఓటర్ జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై రెండు నుండి నాలుగు వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, జూలై ఐదున నామినేషన్ల పరిశీలన, ఆరున నామినేషన్ల ఉపసంహరణ తుది జాబితా ప్రకటించడంతోపాటు గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. జూలై 10న పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. తుది ప్రకటన తర్వాత మూడు రోజుల్లోపు కార్యవర్గ ఏర్పాటు ఉంటుందన్నారు. మొత్తం తొమ్మిది డైరెక్టర్లలలో ఏడు జనరల్, 2 మహిళలకు ఉంటాయన్నారు. నామినేషన్ ఫీజు 750 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ అభ్యర్థి స్వయంగా ప్రతిపాదితులతో వచ్చి ఎన్నికల అధికారికి ఇవ్వాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో కూడా ప్రదర్శనకు పెట్టడం అయిందని, ఓటర్లు ఓటర్ జాబితాను,పరిశీలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పెండం వేణు, కార్యదర్శి దొంత నాగరాజు, వనం నరసింహ, పెండెం బాహన ఋషి, గంజి అశోక్, కైరం కొండ నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు



**బాలాపూర్, జూన్ 29 (వన్ నేషన్):** నాదర్గుల్ గవర్నమెంట్ హైస్కూల్‌లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో యూపీహెచ్‌సీ వైద్యులు మరియు సిబ్బంది కూడా పాల్గొని, ప్రజలకు అవగాహన కల్పించారు.

# దేవేందర్‌నగర్ ఘర్షణతో నాకు సంబంధం లేదు

## కాంగ్రెస్ నాయకుడు జెన్న రాజు



**బోడుప్పల్ /జూన్ 29 /వన్ నేషన్ :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేందర్ నగర్‌లో శనివారం రాత్రి జరిగిన ఘర్షణకు తనకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకుడు జెన్న రాజు స్పష్టం చేశారు. ఆదివారం తన నివాసంలో స్థానిక కాలనీ అధ్యక్షులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై వస్తున్న ఆరోపణలను ఖండించారు.రాజకీయంగా ఎదుగు తున్నాననే అక్కసుతో కొంద రు వ్యక్తులు తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని జెన్న రాజు ఆరో పించారు. ఘటన జరిగిన సమయంలో తాను బోడుప్ప ల్‌లో లేనని, కుటుంబ సభ్యుని మరణం కారణంగా తన స్వగ్రామానికి వెళ్లానని, తిరిగి రాత్రి 3 గంటలకే చేరుకున్నా నని ఆయన వివరించారు. తాను లేని సమయంలో జరిగిన ఘటనకు తనని బాధ్యుడిని చేయడం వెనుక రాజకీయ కక్షలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దేవేందర్ నగర్ ఘటనకు స్థానికంగా విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ బెల్టు షాపులే అసలు కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. మద్యం మత్తులో ఉన్న ఒక వ్యక్తి గృహప్రవేశ వేడుక వద్దకు వెళ్లి గొడవకు దిగడం, ఆ తర్వాత జరిగిన పరిణా మాలు ఘర్షణకు దారితీశా యని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, అక్రమంగా నడుస్తున్న బెల్టు షాపులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘట నపై పోలీసులు నిష్పక్షపాతం గా విచారణ జరిపి, అసలైన బాధ్యులను గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవా లని ఆయన కోరారు. ఎటు వంటి ఆధారాలు లేకుండా రాజకీయ నాయకులను టార్గెట్ చేయడం సరికాదని, దర్యాప్తు జరిగితే అసలు నిజాలు బయటకు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

# మాలల మహాధర్నాకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ఆహ్వానం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట జూన్ 29 (వన్ నేషన్):** మాలల రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ జూలై 5, 2026 న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నిర్వహిస్తున్న మాలల మహాధర్నాకు వచ్చి మాలల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఆహ్వానించిన మాల ప్రజాపంట్ చైర్మన్ డా.మంచాల లింగస్వామి, వైస్ చైర్మన్ దాసరి విశాల్, చీఫ్ కోఆర్డినేటర్ ఆవుల సుధీర్ బాలనాదం, కార్యదర్శులు,పుణ్య భాను ప్రకాష్, మేసే నాందేవ్ పాల్గొన్నారు.

# తాడిపత్రి నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ఆధ్వర్యంలో లక్కీ

## విక్కీ స్టంట్ కోచ్ మన దూదేకుల కులానికి చెందిన ఎం. సాయిబాబాకు ఘన సన్మానం



**తాడిపత్రి, జూన్ 29 (వన్ నేషన్):** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం తాడిపత్రి పట్టణంలో నూర్ భాషా ముస్లిం (దూదేకుల). సేవా సంఘం ఆధ్వర్యంలో యువ సాహస వీరులు లక్కీ సాయి నరసింహారెడ్డి, విక్కీ గౌతమ్ కుమార్ రెడ్డిలకు శిక్షణ అందిస్తున్న ప్రముఖ స్టంట్ కోచ్ ఎం. సాయిబాబాని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కోచ్ ఎం. సాయిబాబా శిక్షణలో లక్కీ.... విక్కీ ప్రపంచస్థాయి సాహస విన్యాసాలు చేసి అందరి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.చేతులపై వరుసగా 100 కార్లు ఎక్కించి, కడుపుపై వరుసగా 100 బైకులు ఎక్కించుకుని సాహస విన్యాసాలు విజయవంతంగా పూర్తి చేసి అసాధారణ ధైర్యసాహసాలను ప్రదర్శించారని కొనియాడారు. ఈ సాహస ప్రదర్శనను వందలాది మంది ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించగా, సోషల్ మీడియాలో కూడా లక్షలాది మంది చూసి అభినందించారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన విన్యాసాలు ఎన్నో సంవత్సరాల కఠోర సాధన, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం మరియు మానసిక ధైర్యంతోనే సాధ్యమవుతాయని తెలిపారు. యువత మంచి లక్ష్యాలతో ముందుకు సాగి క్రీడల్లో రాణించాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశం వెళ్లిందన్నారు. కోచ్ శ్రీ ఎం. సాయిబాబా మాట్లాడుతూ, తమపై చూపిన గౌరవానికి నూర్ భాషా ముస్లిం(దూదేకుల) సేవా సంఘం సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మానం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని అరుదైన సాహస విన్యాసాలు, జాతీయ--అంతర్జాతీయ స్థాయి రికార్డులు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాష ముస్లిం (దూదేకుల) సేవా సంఘం అధ్యక్షులు సెక్రెటరీ ట్రెజరార్ గౌరవ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు, క్రీడాభిమానులు, లక్కీ.. విక్కీ బృంద సభ్యులు పాల్గొని కోచ్ ఎం. సాయిబాబా గారిని, లక్కీ.. విక్కీని ఘనంగా అభినందించారు.

# వర్షాకాల ట్రాఫిక్ సమస్యల నివారణకు సమగ్ర కార్యాచరణ

## - కీలక ఆదేశాలు జారీ చేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్.



**సైబరాబాద్, జూన్ 29 (వన్ నేషన్):** వర్షాకాలంలో ట్రాఫిక్ అంతరాయాలు, వాటర్ లాగింగ్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., అధ్యక్షతన జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్, ట్రాఫిక్ అడ్మిన్ ఏడీసీపీ నరేందర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ డీసీపీ లు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు. సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వాటర్ లాగింగ్ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. గ్రేహౌండ్స్ మరియు ఆక్టోపస్‌కు చెందిన సుమారు 150 మంది సిబ్బందిని ట్రాఫిక్ విధుల్లో పోలీస్ స్టేషన్‌ల వారీగా ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై సమీక్ష నిర్వహించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

ప్రజలతో నేరుగా మమేకమై ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న గ్రేహౌండ్స్, ఆక్టోపస్‌కు చెందిన సుమారు 150 మంది సిబ్బంది పనితీరును కూడా కమిషనర్ సమీక్షించారు. వారికి కేటాయించిన విధులు, ట్రాఫిక్ నియంత్రణలో వారి పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వర్షాకాలంలో స్పందన తీరు వంటి అంశాలపై అధికారులతో చర్చించి, మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అవసరమైన సూచనలు చేశారు. జంక్షన్ల వద్ద ఫ్రీ లెఫ్ట్‌లు, యూ-టర్న్‌లను అడ్డుకునే వాహనాలపై, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు.

వాటర్ లాగింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సమస్యలు తలెత్తే ప్రాంతాలపై సమగ్ర మాస్టర్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రోడ్డు కటింగ్ పనులు చేపట్టే ముందు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. విప్రో జంక్షన్, డీఎల్ఎఫ్ జంక్షన్, షాపూర్ నగర్, కూకట్‌పల్లి వై-జంక్షన్, మియాపూర్, నిజాంపేట్ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రాత్రి వేళల్లో విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బంది తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ జాకెట్లు, రెయిన్ కోట్లు ధరించాలని కమిషనర్ ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలకు సురక్షితమైన, అంతరాయం లేని ప్రయాణాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.

# పీర్జాదిగూడలో ఎస్ఐఆర్ పై సమన్వయ సమావేశం

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం...




**మేడిపల్లి /జూన్ 29 /వన్ నేషన్ :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడు ప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ మరియు మేడిపల్లి డివిజన్లకు చెందిన బిఎల్ఎ (దీూా)ల కోసం ప్రత్యేక సంక్షిప్త సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై సమ న్వయ సమావేశం స్థానిక బండి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి డిసిసి అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి లో బిఎల్ఎలు చొరవ చూపి, ఎలాంటి పొరపాట్లు లేకుండా పేర్ల నమోదును పర్యవేక్షించా లని ఆయన సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి అవసరమైన అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఉన్న ఓట్లు తొలగిపోకుండా చూసుకోవడం, కొత్త ఓటర్లను చేర్చడంపై బిఎల్ఎలు బాధ్య తాయుతంగా వ్యవహరించా లన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలెం దర్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షు లు ప్రభాకర్ రెడ్డి, మాజీ గ్రంధా లయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రి యలోని కీలక అంశాలను వివరించారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి క్షేత్రస్థాయి కార్యకర్తలు సమ న్వయంతో పని చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ సమావేశంలో పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లకు చెందిన మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, ఆలయ చైర్మన్లు, వివిధ పార్టీ అనుబంధ విభాగాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సెల్ నాయకు లు, యూత్ కాంగ్రెస్, సేవాద ళ్, ఎన్ఎస్‌యూఐ, మహిళా విభాగం నాయకులు, కార్యక ర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మిడ్జిల్ టూ.. తెలంగాణ సీఎం

(1వ పేజీ తరువాయి)

బీఆర్ఎ?సఎల్పీలో విలీనం కావడం, ఆ పార్టీ మనుగడా ప్రశ్నార్థకం కావడంతో తన లక్ష్య సాధన కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే టీడీపీపై తనకున్న గౌరవాన్ని ప్రకటిస్తూనే.. తాను ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వస్తుందో టీడీపీ అధినేత చంద్రబాబుకు సుదీర్ఘ లేఖ రాశారు. తద్వారా టీడీపీ మద్దతు దారుల్లో తన పట్ల ఉన్న అభిమానాన్ని పదిలపరుచుకోగలిగారు. తదనంతర కాలంలో తనదైన వాగ్దాటి, అధికార పార్టీపై రాజీలేని పోరాటంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని జనాకర్షక నేతగా ఎదిగారు. ప్రజల్లో రేవంత్‌రెడ్డికి వస్తున్న స్పందనను గ్రహించిన అధిష్ఠానం.. 2018 ఎన్నికలకు ముందు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

## భారతీయ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో డా. పెరుక రాజుకు

# తెలంగాణ నంది పురస్కారం-2026

హైదరాబాద్, జూన్ 29 (వన్‌నేషన్): దేశవ్యాప్తంగా సుపరిచితులైన ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త డా. పెరుక రాజు గారు అనువాద సాహిత్య రంగంలో చేస్తున్న విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మకమైన తెలంగాణ నంది పురస్కారం--2026కు ఎంపికై, నేడు ఆ పురస్కారాన్ని అందుకున్నారు.




భాగ్యనగరంలోని తెలంగాణ సారస్వత కళా పరిషత్ వేదికగా భారతీయ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన వైభవోపేత కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు.

తెలుగు భాషతో పాటు పలు భారతీయ భాషల్లో సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే రచనలు, అనువాదాల ద్వారా సాహిత్యానికి ఆయన అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. భారతీయ భాషల మధ్య భావాలు, సంస్కృతులు, సాహిత్య వారసత్వాన్ని అనుసంధానిస్తూ ఆయన చేసిన కృషి విశేష ప్రశంసలు అందుకుంది.

భారతమాత గర్వించే తెలంగాణ ముద్దుబిడ్డ అయిన డా. పెరుక రాజు గారు ప్రస్తుతం దేశ రక్షణ శాఖకు చెందిన భారత ఆర్మీలో జూనియర్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. విధి నిర్వహణతో పాటు సాహిత్య సేవను సమన్వయం చేస్తూ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ ఆయన ముందంజలో ఉన్నారు. పేద, అణగారిన వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకొని "మైగిఫ్ట్ " స్వచ్ఛంద సంస్థను స్థాపించి దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "ప్రోత్సహించడమే నిజమైన బహుమతి" అనే జీవన తత్వంతో ఆయన చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయి.

ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకున్న డా. పెరుక రాజు గారు ఈ ప్రతిష్ఠాత్మక తెలంగాణ నంది పురస్కారం--2026కు ఎంపిక కావడం పట్ల సాహితీవేత్తలు, కళాకారులు, అభిమానులు, వివిధ రంగాల ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు బాబు మోహన్, వైస్ ఛాన్సలర్ మల్లారెడ్డి, సినీ దర్శకుడు డా. రంజిత్, నటి రోజా, హీరో హరీహరను మన ఫిల్మ్ చాంబర్ అధ్యక్షులు పలువురు సినీ ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, యువత పాల్గొన్నారు. ఈ వేడుకలో ఐతీరా సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు. పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# బోడుప్పల్ దేవేందర్ నగర్ దాడి కేసు

**13 మంది అరెస్ట్....**

మేడిపల్లి /జూన్ 29 /వన్ నేషన్ : బోడుప్పల్ పరిధిలోని దేవేంద ర్ నగర్ కాలనీలో గృహప్రవేశ వేడుక సందర్భంగా జరిగిన దాడి ఘటనలో 13 మంది నిందితులను మేడిపల్లి పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ విష యాన్ని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ డి. జలందర్ రెడ్డి ఆదివారం వెల్లడించారు. జూన్ 27న రాత్రి 8 గంటల సమయంలో అనూప్ కుమార్ తన నివాసం లో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గతంలో జరిగిన చిన్న గొడవలను మనసులో పెట్టుకున్న సుమా రు 15 నుంచి 20 మంది వ్యక్తులు, ద్విచక్ర వాహనాలపై అక్కడికి చేరుకున్నారు. కర్రలు, హాకీ స్టిక్స్‌తో అనూప్ కుమార్ మరియు ఆయన కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారు. అంతేకాకుండా, నివాసంలోకి అక్రమంగా ప్రవేశించి ఇంట్లోని సామాగ్రిని ధ్వంసం చేయడమే కాకుండా, బయట పార్క్ చేసిన కార్లు మరియు ద్విచక్ర వాహనాల ను కూడా పాడుచేశారు.



ఈ ఘటనను సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తున్న సమీప నివాసి, విలేకరి విష్ణు గౌడ్‌పై కూడా నిందితులు దాడి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఈ ఘటనపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్లు 935/ 2026 మరియు 937/2026 కింద రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. నిందితులను గుర్తించి న పోలీసులు, జూన్ 28 రాత్రి 13 మందిని అదుపులోకి తీసుకుని, సోమవారం రిమాం డ్‌కు తరలించారు. ఇందులో

వసురి సాయి కుమార్ (33), పులి ప్రదీప్ కుమార్ (32), కేమిడి రామకృష్ణ (23), కొమ్ము వేణు (21), ఆరుట్ల సుశాంత్ రెడ్డి (25), తాటి కాయల విష్ణు (23), కుంకు డుపాముల ఉదయ్ కుమార్ (22), మహమ్మద్ అక్తర్ (25), మేడికొండ సంతోష్ కుమార్ (24), కదురు సాయి తేజ (21), అకునూరి అరుణ్ (20), తొండ మహేష్ (32), వసురి యాకయ్య (60). ఈ ఘటన లో పాల్గొన్న మిగిలిన నింది తుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేసి చట్టం ముందు ఉంచుతామని ఇన్‌స్పెక్టర్ జెలందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# వైసీపీ కొత్త డ్రామా!

**(1వ పేజీ తరువాయి)**

జనంలోకి తీసుకెళ్లాలని ఆయన మంత్రులకు సూచించారు. అసలు రాజధాని అమరావతిని తాము గుర్తించబోమని చెప్పి, మూడు రాజధానుల స్థానంలో మావిగన్ అంటూ ప్రతిపాదించిన జగన్ ఇప్పుడు రైతు పరిరక్షణ సమితి పేరుతో నేతలను పంపడం ఏమిటని, పరామర్శలకు వెళ్లే వారు రౌడీషీటర్లను వేసుకుని దండయాత్ర మాదిరిగా వెళతారా అని సీఎం ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన వ్యక్తులే రాజధానికి వైసీపీ నేతలతో కలిసి వెళ్లిన దృశ్యాలు మీడియాలో వైరల్ అయ్యాయన్నారు. పరామర్శకు వెళ్లేటప్పుడు రౌడీషీటర్లను ఎందుకు తీసుకెళ్లాలని నిలదీశారు. ఈ అంశాలన్నింటినీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన మంత్రులను కోరారు. హోంమంత్రి అనితపై వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు అసహ్యకరమైనవని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి చర్చకు పెట్టాలని మంత్రులను సీఎం చంద్రబాబు కోరారు.

# బోడుప్పల్‌లో గృహప్రవేశ వేడుకలో ఘర్షణ

## - ఇళ్లు, వాహనాలు ధ్వంసం, పలువురికి గాయాలు -

## పోలీసులు కేసు నమోదు 13 మంది అరెస్ట్...



బోడుప్పల్ /జూన్ 29 /వన్ నేషన్ : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడు ప్పల్ సర్కిల్-10, దేవేందర్ నగర్ మరియు అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో శనివారం రాత్రి జరిగిన ఒక గృహప్రవేశ వేడుకలో తలెత్తిన ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనలో పలువురికి గాయా లు కావడంతో పాటు, ఇళ్లు మరియు వాహనాలు ధ్వంస మయ్యాయి. స్థానిక సమాచా రం ప్రకారం, గృహప్రవేశ వేడు క జరుగుతున్న ఇంటి వద్ద జరిగిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చి, రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. గృహ ప్రవేశానికి వచ్చిన బంధువుల కు మరియు అదే ప్రాంతానికి చెందిన ఒక వృద్ధుడికి మధ్య జరిగిన ఘర్షణ, ఆ తర్వాత ఇరు వర్గాల వారు ఎదురుదా డికి దిగే స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో జరిగిన గొడవలో ఇళ్లు మరియు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. ఘటనా స్థలంలో ఉన్న ఒక వ్యక్తి ఈ దృశ్యాలను చిత్రీకరిం చడం వల్ల గొడవ మరింత ఉద్రిక్తతకు దారితీసినట్లు స్థాని కులు చెబుతున్నారు. ఈ ఘటనపై సమాచారం అందు కున్న మేడిపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు లోకి తెచ్చారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసు పత్రికి తరలించారు. పోలీసు లు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, 13 మందిని అరెస్టు చేశారు. అయితే, ఈ ఘర్షణకు కారణమైన అసాంఘిక కార్యకలాపాలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో ఇష్టానుసారంగా నిర్వహిస్తు న్న అనధికారిక మద్యం విక్రయాల వల్లే ఇలాంటి అశాంతి నెలకొంటుందని, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థాని కులు కోరుతున్నారు. ఈ కేసులో పోలీసులు పక్షపాతం లేకుండా నిష్పాక్షికంగా విచార ణ జరిపి, బాధ్యులపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





# సికింద్రాబాద్‌లో ఘనంగా ఏఐసీఎఫ్ 30వ వార్షికోత్సవ వేడుకలు, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో భవిష్యత్ కార్యాచరణపై చర్చ

సికింద్రాబాద, జూన్ 29 (వన్‌నేషన్): సికింద్రాబాద్‌లోని ఆమ్ షమీరా బిల్డింగ్‌లో సోమవారం ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ 30వ వార్షికోత్సవ వేడుకలు జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంస్థ భవిష్యత్ కార్యాచరణ, దళిత క్రైస్తవుల సాధికారత, సామాజిక న్యాయం, నాయకత్వ వికాసం తదితర అంశాలపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ క్రైస్తవ మేధావి ఎల్. కె. మృత్యుంజయ గౌరవ ఆహ్వానితులుగా హాజరుకాగా, ముఖ్య అతిథులుగా రెవ. డా. డేవిడ్ కదారి, శ్రీమతి కళ్యాణి చొప్పల, బిషప్ డా. ఆరోన్ మేడ, ఎల్‌బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్చ్ బిషప్ ఎం. ఎస్. దయానంద్, రెవ. డా. పి. సోలమన్ రాజు, రెవ. సునిల్, పాస్టర్ జి. శాంతి కుమార్, జయశ్రీ టైటస్, వనితా అలెగ్జాండర్, శ్రీమతి డి. మంగేశ్వరి, డా. ఎస్. అబ్రహం, పాస్టర్ కడియం కృపాకర్, బిషప్ కె. వై. స్వామి, రాజ్ కింగ్, జాషువా డానియెల్, జి. స్టాన్లీ ఆంథోనీ, ఎన్. ప్రదీప్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.




అదేవిధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కమిటీ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో నూతన రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటయ్యే వరకు సంస్థ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కళ్యాణి చొప్పల అధ్యక్షురాలుగా తెలంగాణ అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. అనంతరం 30వ వార్షికోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐసీఎఫ్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజుని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గద్దపాటి విజయరాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దళిత క్రైస్తవుల హక్కులు, గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఏఐసీఎఫ్ నిరంతర పోరాటం చేస్తోందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని, తన ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి బిషప్‌లు, పాస్టర్లు, ఏఐసీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా దళిత క్రైస్తవుల న్యాయమైన హక్కుల సాధన కోసం సంస్థ మరింత బలంగా ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సంస్థ భవిష్యత్ కార్యాచరణ, నాయకత్వ నిర్మాణం, సంస్థ విస్తరణ, దళిత క్రైస్తవుల సాధికారతకు సంబంధించిన పలు కీలక అంశాలపై పాల్గొన్న ప్రముఖులు తమ విలువైన సూచనలు, అభిప్రాయాలు వెల్లడించినట్లు ఆయన తెలిపారు.